TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

సంపుటి :01 | సంచిక :24 | పేజీలు 8 వెల : 5 | గురువారం 08 అక్టోబర్ 2026

విలేకరులు కావలెను

జర్నలిస్టులే యాజమాన్యంగా నడపబడుతూ
ప్రజా గొంతుకై అనతికాలంలోనే ప్రభంజనం సృష్టిస్తున్న
స్పందన దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.ఆసక్తి ఉన్న వార
ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించండి
9440657806,9440697806



2లో

## తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ

19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు.



2లో

- ఢిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం
- జంతర్‌మంతర్ వద్ద విపక్ష ఎంపీల ఆందోళన!
- రాహుల్, ప్రియాంక సహా విపక్ష ఎంపీలు అరెస్ట్
- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన

# దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు..

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఢిల్లీ పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఎంపీలతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను కొడతారా? ఈడ్చి పడేస్తారా? ఈసీని కలుద్దామని ఎంపీలు అడగడం నేరమా?" అంటూ మండిపడ్డారు.

- బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..
- మోదీ, అమిత్ షా నిరంకుశత్వం
- ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి
- ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి
- ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం



2లో

## పోరాటం ఆపేది లేదు

అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.

## నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

- కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
- దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
- 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ



2లో





2లో

## మహిళలకు రూ.2,500, బంగారం.. ఆ ప్రచారంలో నిజం లేదన్న తెలంగాణ ప్రభుత్వం

ఇది పూర్తిగా అసత్యమని కొట్టిపారేసిన తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేరుతో ఏఐ టూల్స్‌తో డీప్‌ఫేక్ వీడియో సృష్టి సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని ప్రజలకు ప్రభుత్వ సూచన



2లో

## ఈజీ మనీ ఆఫర్ల పట్ల అప్రమత్తం

హెచ్చరించిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

### సైబర్ మోసాలు చేస్తున్న 101 మంది అరెస్ట్

సెప్టెంబర్ 23 నుంచి రెండు వారాల పాటు కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరిలో ఈ ఆపరేషన్ కొనసాగింది. అసలు ఈ నెట్‌వర్క్‌లో ముఖ్యమైన పాత్ర పోషించింది మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్. అంటే.. సైబర్ మోసగాళ్లు తమ పేర్లపై కాకుండా ఇతరుల బ్యాంక్ ఖాతాలను డబ్బులు స్వీకరించడానికి, ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఉపయోగించుకోవడం. ఇందుకోసం కొందరు ఏజెంట్లు కమీషన్ తీసుకుని బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు సమకూర్చినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన 101 మందిలో 19 మంది ఏజెంట్లు, 81 మంది మ్యూల్ అకౌంట్ హోల్డర్లు ఉన్నారు.





2లో

## దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు..

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం!

ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు

## రెపో రేటు 5.50 శాతానికి పెంపు





2లో



# ఈజీ మనీ ఆఫర్ల పట్ల అప్రమత్తం

హైదారాబాద్,: ఒక్క బ్యాంక్ అకౌంట్ ఇస్తే డబ్బులు వస్తాయి.. కమీషన్ తీసుకోండి.. ఈజీ మనీ! సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్‌లో ఇలాంటి మెసేజ్‌లు చూసి చాలామంది పెద్దగా పట్టించుకోరు. కానీ ఇలాంటి చిన్న ఆఫర్లే చివరకు భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో భాగం చేసే ప్రమాదం ఉంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించిన భారీ మల్టీ–స్టేట్ ఆపరేషన్ ఇప్పుడు ఇదే విషయాన్ని బయటపెట్టింది. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో 18 మంది మహిళలు సహా 101 మంది నిందితులు అరెస్టయ్యారు. వీరి ద్వారా సుమారు 17 కోట్ల మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సెప్టెంబర్ 23 నుంచి రెండు వారాల పాటు కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరిలో ఈ ఆపరేషన్ కొనసాగింది. అసలు ఈ నెట్‌వర్క్‌లో ముఖ్యమైన పాత్ర పోషించింది మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్. అంటే.. సైబర్ మోసగాళ్లు తమ పేర్లపై కాకుండా ఇతరుల బ్యాంక్ ఖాతాలను డబ్బులు స్వీకరించడానికి, ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఉపయోగించుకోవడం. ఇందుకోసం కొందరు ఏజెంట్లు కమీషన్ తీసుకుని బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు సమకూర్చినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన 101 మందిలో 19 మంది ఏజెంట్లు, 81 మంది మ్యూల్ అకౌంట్ హోల్డర్లు ఉన్నారు. అంటే నా అకౌంట్ మాత్రమే కదా.. నేను ఏం చేశాను? అనే నిర్లక్ష్యం ఎంత ప్రమాదకరమో ఈ కేసు చెబుతోంది. అంతేకాదు.. ఈ నిందితుల బ్యాక్‌గ్రౌండ్ చూస్తే సైబర్ క్రైమ్ అంటే కేవలం చదువు లేని వాళ్లు లేదా నిరుద్యోగులే చేస్తారనే అపోహ కూడా తప్పని అర్థమవుతోంది. అరెస్టయిన వారిలో వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులు, గృహిణులు, డ్రైవర్లు, సేల్స్–మార్కెటింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఒక టాటా క్యాపిటల్ ఉద్యోగి కమీషన్ కోసం సైబర్ మోసగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సమకూర్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుండగా, ఒక ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగి తన బ్యాంక్ అకౌంట్‌ను మోసపూరిత లావాదేవీలకు ఉపయోగించేందుకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. మరో నిందితుడికి దేశవ్యాప్తంగా 50 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇంకొకరికి 60 కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 101 మందిలో 50 మందికి దేశవ్యాప్తంగా ఐదుకు పైగా నేర సంబంధాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తులో మరో షాకింగ్ విషయం కూడా బయటపడింది. మ్యూల్ అకౌంట్ల ద్వారా వచ్చిన డబ్బును ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేయడం, ఇతర ఖాతాలకు బల్క్ ట్రాన్స్‌ఫర్లు చేయడం, విదేశీ లావాదేవీలకు ఉపయోగించడం వంటి మార్గాల్లో తరలించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ పనికి అకౌంట్ హోల్డర్లు, మధ్యవర్తులకు మోసపూరిత మొత్తంలో 5 శాతం వరకు కమీషన్ ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అంటే సోషల్ మీడియాలో కనిపించే 'అకౌంట్ ఇవ్వండి.. కమీషన్ తీసుకోండి' అనే ఈజీ మనీ ఆఫర్ వెనుక ఎంత పెద్ద నెట్‌వర్క్ ఉండొచ్చో ఊహించుకోవచ్చు. ఈ ఆపరేషన్‌లో ఏడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో నమోదైన 51 కేసులకు సంబంధించి అరెస్టులు జరిగాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 1,172 నేర సంబంధాలు గుర్తించగా, అందులో 206 తెలంగాణకు సంబంధించినవిగా గుర్తించారు. ఇక యువత ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. ఓటీపీ, సిమ్, కేవైసి వివరాలు, సోషల్ మీడియా ప్రొఫైల్ కూడా నేరగాళ్లకు ఆయుధాలుగా మారొచ్చు. పార్ట్‌టైమ్ జాబ్, ఇన్‌స్టంట్ ఇన్‌కమ్, ట్రేడింగ్ ప్రాఫిట్, క్రిప్టో రిటర్న్స్, టాస్క్ కంప్లీట్ చేసి డబ్బు సంపాదించండి అంటూ వచ్చే ప్రతి ఆఫర్ నిజం కాదు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో పోలీసులు, కస్టమ్స్, కొరియర్ అధికారులు అంటూ వీడియో కాల్స్ చేసి డబ్బులు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలి. ఎవరైనా మీ అకౌంట్‌ను ఉపయోగించుకోవడానికి కమీషన్ ఆఫర్ చేసినా.. ఒక్కసారి మాత్రమే అని చెప్పినా.. ఒప్పుకోకండి. ఎందుకంటే మీ అకౌంట్‌లో జరిగిన ట్రాన్సాక్షన్‌కు మీరు కూడా సమాధానం చెప్పాల్సి రావచ్చు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

హైదారాబాద్: తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

# నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది



న్యూఢిల్లీ: సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్ఠల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు

# దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు..




హైదారాబాద్: దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది.ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది. రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440. అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది. ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.75 శాతానికి చేరాయి.ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దీంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జులైలో ఇది 4.45 శాతంగా ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపో రేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపో రేటు పెరగొచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, మార్కెట్లలో మారుతున్న రిస్కుల నేపథ్యంలో ముందస్తు చర్య తీసుకోవడం మంచిదని ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావం, అక్టోబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కూడా రబీ పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు తెలిపారు.

మరోవైపు రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

# దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు..



న్యూఢిల్లీ, అక్టోబర్ 07(ఆర్ఎన్ఏ): దిల్లీలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విపక్ష ఎంపీల సమావేశం అనంతరం, ఈసీ కార్యాలయానికి వెళ్లడానికి ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంకావడంతో ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరును ఖండిస్తూ, ఆయన రాజీనామా డిమాండ్‌తో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు.జంతర్ మంతర్ నిరసనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమత్రి అమిత్‌షాలు జ్ఞానేశ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడితే తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, వాటిని తాను మెడల్స్ భావిస్తానని తెలిపారు. ఇప్పటి వరకు తనపై 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, 100 మెడల్స్ సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈసీని కలుద్దామని 300 మంది వెళితే మాకు అనుమతి నిరాకరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదు. మా దృష్టిలో ఆయన చట్టబద్ధమైన అధికారి కాదు. దేశద్రోహులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సీఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సహా విపక్ష ఎంపీలు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు బయలుదేరగా, వారిని అడ్డుకోవడానికి వందలాది మంది భద్రతా బలగాలు మోహరించాయి. ఈ క్రమంలో జంతర్‌మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.దిల్లీ పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఎంపీలతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను కొడతారా? ఈడ్చి పడేస్తారా? ఈసీని కలుద్దామని ఎంపీలు అడగడం నేరమా?" అంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, విపక్ష ఎంపీలను పోలీసులు అరెస్టు చేశారు. మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగంణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా– శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక
గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశపై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

# పోరాటం ఆపేది లేదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 07(ఆర్ఎన్ఏ): దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా



కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

స్పందన
తెలుగు దినపత్రిక

# జిన్నారంలో ముదిరాజుల గర్జన!





### బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలంటూ 500 మందితో భారీ ర్యాలీ

### తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం.. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

**జిన్నారం, అక్టోబర్ 7 (స్పందన):**

బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలనే డిమాండ్‌తో జిన్నారంలో ముదిరాజులు గర్జించారు. తమ హక్కుల సాధన కోసం మండలంలోని సుమారు 500 మంది ముదిరాజులు ఒక్కటై భారీ ర్యాలీ చేపట్టారు. ముదిరాజ్ సంఘ భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేసి తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ర్యాలీలో ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జిన్నారం ప్రధాన వీధులు నినాదాలతో మార్మోగాయి. ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చి విద్య, ఉద్యోగ రంగాల్లో తగిన రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బీసీ–ఏ సాధన పోరాట రాష్ట్ర జేఏసీ చైర్మన్ గుల్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ముదిరాజులు వెనుకబాటుతనం, పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజుల పరిస్థితిని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2009లో వారిని బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చేలా జీవో నంబర్ 15ను తీసుకొచ్చారని తెలిపారు. అయితే జీవో నంబర్ 15ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కేసు నమోదైందని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. 2022లో బీసీ కమిషన్ ద్వారా ముదిరాజులకు న్యాయం చేసేలా తీర్పు వచ్చినప్పటికీ ప్రభుత్వాలు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఆరోపించారు. బీసీ–డీలో కొనసాగడం వల్ల ముదిరాజు విద్యార్థులు విద్యా రంగంలో రిజర్వేషన్ అవకాశాలను కోల్పోతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి

బీసీ కమిషన్ హియరింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించకపోతే జిన్నారంలో మొదలైన ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు. ముదిరాజులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ రవికాంత్, ముదిరాజ్ పోరాట సమితి అధ్యక్షులు సుంకరబోయిన మహేష్,

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మున్ని నర్సింలు, నీలం సత్యనారాయణ, నాయకులు జలగారి మల్లేశం, మద్దూరి పెంటేష్, బాలు గారి శ్రీనివాస్, మహేష్, వీర్ణల సత్యనారాయణ, పుట్టి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో సోఫిట్ నిర్మాణానికి స్థల పరిశీలన...

**కోహిర్, అక్టోబర్ 7 (స్పందన)**



సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సోఫిట్ నిర్మాణానికి సంబంధించి అధికారులు స్థల పరిశీలన, మార్కింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సోఫిట్ నిర్మాణానికి అనువైన ప్రదేశాలను పరిశీలించిన అధికారులు, నిర్మాణ పనులకు అనుగుణంగా స్థలాలను గుర్తించి మార్కింగ్ చేశారు.

గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో సోఫిట్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు నీటి ప్రవాహాన్ని క్రమ బద్ధీకరించేందుక ఈ నిర్మాణాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. స్థల పరిశీలనలో భాగంగా అధికారులు గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి, నిర్మాణాలకు అవసరమైన స్థలాల వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం సాంకేతిక సిబ్బంది ఆధ్వర్యంలో మార్కింగ్ చేపట్టారు. నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం చేపట్టి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో, గ్రామ సర్పంచ్, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటాం.. మాజీ మంత్రి హరీష్ రావు భరోసా...

**జహీరాబాద్ అక్టోబర్ 07(స్పందన)**



నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు భరోసా ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గౌరవ జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ మల్గి గ్రామ సభలో యువకులపై జరిగిన దౌర్జన్యం పై మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తలకు ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలను వివరించారు. కార్యకర్తలు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా వారికి పార్టీ అండగా ఉంటుందని, న్యాయపరంగా అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారన్నారు. కార్యకర్తలే పార్టీకి బలం వారి కోసం ఎల్లప్పుడూ ముందుంటాం అన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు

### అర్హతలు, నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే రిజిస్ట్రేషన్, రెన్యువల్

### స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

### అడిషనల్ కలెక్టర్ పాండు



**సంగారెడ్డి,అక్టోబర్ 7(స్పందన)**

గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించే పీసీపీఎన్డీటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అడిషనల్ కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, రికార్డుల నిర్వహణ, చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ సమయంలో అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హతలు, అవసరమైన అనుమతులు కలిగి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలోనైనా గర్భిణీ స్త్రీలకు నిర్వహించే స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడా, మగా అనే లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లు గుర్తిస్తే పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాల అనుమతులను రద్దు చేయడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజ్ చేసే చర్యలుకూడా చేపట్టాలని స్పష్టం చేశారు.

జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో స్కానింగ్‌కు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు, రిజిస్టర్లు తదితరాలను నిబంధనల ప్రకారం సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

రికార్డుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలను ప్రోత్సహించే వారితో పాటు, వాటికి సహకరించే వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని ఆయన తెలిపారు. పీసీపీఎన్డీటీ చట్టంలోని నిబంధనలు, లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కలిగే

అనర్థాలు, భ్రూణ హత్యల నివారణపై జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నివారణ, పీసీపీఎన్డీటీ చట్టం సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

**ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చేసారు.**

ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి, డీసీహెచ్ఎస్ శ్రీధర్ కుమార్ , జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు డా. లక్ష్మి శైలజ, డా. శశికల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అడ్వకెట్ శైలజ ,డా. రాజు గౌడ్,సంబంధిత వైద్యులు, పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి తట్టు నారాయణ.....

**జహీరాబాద్ అక్టోబర్ 07 (స్పందన)**



నియోజకవర్గం పరిధిలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని అలాగే త్రీ ఫేజ్ కరెంట్ కనీసం ఆరు గంటలు కూడా సరిగ్గా వదలడం లేదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఈ సీజన్‌లో సరైన సమయంలో వర్షాలు పడక పోవడంతో పంటల సాగు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. వర్షా భావ పరిస్థితులతో ఇప్పటికే రైతులు ఆందోళనలో ఉన్నారని, మరోవైపు విద్యుత్ సమస్యలు వారి ఇబ్బందులను మరింత పెంచుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు సరిగా పండక నష్టపోయే రైతులను ప్రభుత్వం గుర్తించి, తగిన విధంగా ఆదు కోవాలన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, సాగు నీరు, తాగునీరు, వర్షాభావ పరిస్థితులకు సంబంధించిన సహాయక చర్యలను వేగంగా చేపట్టి, రైతులకు భరోసా కల్పించాలని తట్టు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దరఖాస్తులు సమర్పించవలసిన స్థలం
ఆఫ్‌లైన్ దరఖాస్తుల కోసం: సమీప పోలీస్ స్టేషన్లలో
ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం: QR కోడ్ స్కాన్ చేయండి

# ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**- అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి: జిన్నారం ఎస్ఐ హనుమంతు**

**జిన్నారం , అక్టోబర్ 6 (స్పందన):**



పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఉచిత శిక్షణ అందించనుందని జిన్నారం ఎస్ఐ హనుమంతు తెలిపారు. ఎస్సై , కానిస్టేబుల్ పోస్టుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేకంగా బోధన అందించడంతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా పేద, నిరుద్యోగ, వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు సంబంధించిన దరఖాస్తులను అక్టోబర్ 3 నుంచి 7వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబర్ 10 నుంచి 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల

సౌకర్యార్థం సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలతో పాటు ఫిజికల్ టెస్ట్‌కు కూడా సమర్థంగా సిద్ధమయ్యేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హత, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, పోస్టర్‌లో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా కూడా పూర్తి వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని గుమ్మడిదల ఎస్ఐ సూచించారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

# అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత కార్డుల అందజేత

### జిన్నారంలో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

**జిన్నారం, అక్టోబర్ 7 (స్పందన):**



అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యేలా నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ కేంద్రమైన జిన్నారంలో బుధవారం నూతన ఆహార భద్రత (స్మార్ట్ రేషన్) కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్లు స్వప్న రాజేందర్ రెడ్డి, ఎరవల్లి దిన ప్రవీణ్, శిల్పా నాగరాజుతో పాటు రెవెన్యూ అధికారులు కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ వార్డులకు చెందిన మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నూతన కార్డులను స్వీకరించారు. నూతన ఆహార భద్రత కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సౌకర్యాలు అందడంతో పాటు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- జిన్నారం ఎస్ఐ హనుమంతు**

**జిన్నారం, అక్టోబర్ 7 (స్పందన):**




రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిన్నారం ఎస్ఐ హనుమంతు సూచించారు. మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమంతు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు సమాచారం, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని, తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పచ్చటి చీరల పసందైన నవ్వు..అనుపమ
# సొగసైన స్టైల్ ఖజానా..

సిన్మా, అక్టోబర్ 6:ఆకుపచ్చ పట్టు బ్లౌజు, పచ్చ-బంగారు చారల చీరల అనుపమ పరమేశ్వరన్ ఇచ్చిపడేసే ట్రెడిషనల్ అవతార్‌లో గత్తర లేపుతోంది.. సటిల్ చోకర్, పచ్చటి గాజులు, ఉంగరం జత చేసి తన హృద్యమైన చిరునవ్వుతో అందరి దిల్‌ని కైవసం చేసుకుంది. ఈ కమాల్ లుక్‌లో బేఫికర్‌గా హుందాతనం ఒలకబోస్తూ అందరిమైండ్ బ్లాక్ చేస్తోంది. ఈ కిర్రాక్ ట్రెడిషనల్ మెరుపులు చూసి ఫ్యాన్స్ అంతా ఫ్లాట్ అయిపోతున్నారు!



# ఎల్లో చున్నీతో వైబ్స్ నెక్స్ట్ లెవెల్..

## 'ఇట్లు అర్జున' రిలీజ్ డేట్ వాయిదా బటన్ కన్ఫర్మ్!

సిన్మా, అక్టోబర్ 6: వెంకీ కుడుముల ప్రొడక్షన్‌లో 'వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్' బ్యానర్‌పై వస్తున్న యూత్‌ఫుల్ మూవీ 'ఇట్లు అర్జున' గదర్ లేపుతోంది! అనీష్, అనస్వర రాజన్ జంటగా మహేష్ ఉప్పల డైరెక్షన్, తమన్ కమాల్ మ్యూజిక్‌తో వస్తున్న ఈ లవ్ స్టోరీ అప్‌డేట్స్ నెట్టింట కిర్రాక్ వైబ్ ఇస్తున్నాయి. 'హై రే', 'చిన్ని చిన్ని' సాంగ్స్ దిల్ ఖుష్ చేసిన తర్వాత, థర్డ్ సింగిల్ 'ఎల్లో చున్నీ' అక్టోబర్ 8న రిలీజ్ కాబోతోందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆల్మోస్ట్ అక్టోబర్ 9న థియేటర్లలో ఇచ్చిపడేద్దాం అనుకున్నా, చిన్న బ్రేక్ ఇచ్చి రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 30కి షిఫ్ట్ చేశారు. ఈ క్రేజీ అప్‌డేట్ చూసి

# రాకా బాక్సాఫీస్ బాంబు..
## ఐకాన్ స్టార్ బన్నీ సీక్వెల్ హంగామా!



**సిన్మా, అక్టోబర్ 6:**

అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న 'రాకా' మూవీ గదర్ లేపే క్రేజీ అప్‌డేట్‌తో సోషల్ మీడియాలో మైండ్ బ్లాక్ చేస్తోంది! రూ. 1000 కోట్ల బూమ్ బూమ్ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ కమాల్ ప్రాజెక్ట్‌లో బన్నీ త్రిపాత్రాభినయంలో ఇచ్చిపడేసే అవతార్ ఎత్తబోతున్నాడంట. భారీ యాక్షన్, విజువల్ వండర్ గ్రాండియర్‌ను కాంప్రమైజ్ కాకుండా కథను ఎక్స్‌ప్యాండ్ చేసి, ఒకే పార్ట్ కాకుండా పార్ట్-1, పార్ట్-2గా థియేటర్లలోకి తెచ్చేలా ప్లాన్స్ నడుస్తున్నాయి. 2027 టార్గెట్‌గా ప్యాన్ ఇండియా లెవెల్లో పక్కా ప్లాన్‌తో దిగుతున్న ఈ బిగ్గెస్ట్ మాస్ విజువల్ హంగామా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఫ్యాన్స్ అంతా దిల్ ఖుష్ అయి ఫుల్ వేయిటింగ్

## లేత పసుపు రంగుల గులాబీ.. శివాంగి వర్మ
# చమక్‌దార్ జవాబీ!

**సిన్మా, అక్టోబర్ 6:**

తాజా ఫోటోషూట్‌ల తోటి సోషల్ మీడియాలో గదర్ లేపుతోంది నటి, టీవీ యాంకర్ శివాంగి వర్మ. లేత పసుపు రంగు పూల దుస్తులలా సూర్యకాంతి లెక్క మెరిసిపోతూ, తనదైన కిర్రాక్ చార్మ్‌తో అందరి దిల్‌ని కైవసం చేసుకుంది. బేఫికర్‌గా హుందాతనం ఒలకబోస్తూ, చూపు తిప్పుకోనివ్వకుండా గ్లామర్ హంగామా చేస్తోంది. ఈ కమాల్ అప్పియరెన్స్ చూసి ఫ్యాన్స్ అంతా ఫ్లాట్ అయిపోయి దివానా అవుతున్నారు. గ్లామర్‌తోటి అందరి మైండ్ బ్లాక్ చేస్తూ సోషల్ మీడియాకి బాద్షా అనిపించుకుంటోంది..



## నూకరాజు
# వైల్డ్ కార్డ్ ధమాకా..
## రెమ్యూనరేషన్‌లో ఇచ్చిపడ్డేస్తే సట్కా!

సిన్మా, అక్టోబర్ 6



: బిగ్ బాస్ తెలుగు 10 హౌస్‌లో గదర్ లేపేందుకు కమెడియన్ నూకరాజు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నాడంట.. నెల రోజుల్లో నలుగురు ఎలిమినేట్ అవ్వగానే, ఈ వీకెండ్ హౌస్‌లోకి అడుగుపెట్టి కిర్రాక్ సందడి చేయబోతున్నాడు. జబర్దస్త్‌లో ఆల్రెడీ ఆటో రాంప్రసాద్, నాటీ నరేష్ హల్చల్ చేస్తుంటే, నూకరాజు రాకతో కామెడీ నెక్స్ట్ లెవెల్ ఉండబోతోంది. ఇక రెమ్యూనరేషన్ విషయంలో రాంప్రసాద్ వారానికి రూ. 3.5-4 లక్షలు తీసుకుంటే, నూకరాజు దాన్ని మించి భారీ రేంజ్‌లో వసూల్ చేస్తున్నాడని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది. ఈ కమాల్ వార్త విన్నాక ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుష్ అయి దివానా అవుతున్నారు..

## కిర్రాక్ డ్రెస్సుల తోటా.. దీక్షా సింగ్
# మజబూత్ లుక్స్!



**సిన్మా, అక్టోబర్ 6:**

బోల్డ్ లుక్స్ తోటి బజార్లలా గదర్ లేపుతోంది మోడల్ దీక్షా సింగ్.. మాజీ మిస్ ఇండియా రన్నరప్ అయిన ఈ నటి, వైట్ క్రాప్ టాప్ అండ్ చెక్స్ ప్లాయిడ్ స్కర్ట్ వేసుకొని ఇచ్చిపడేసే అవతార్ లో దర్శనమిచ్చింది. బేఫికర్గా తన ఓన్ స్టైల్ మెయింటైన్ చేస్తూ, గ్లామర్ అండ్ ఫ్యాషన్ కి కొత్త డెఫినిషన్ ఇస్తోంది. ఈ కిర్రాక్ అప్పియరెన్స్ చూసి ఫ్యాన్స్ అంతా దివానా అయిపోతున్నారు. కమాల్ గ్లామర్ తోటి అందరి మైండ్ బ్లాక్ చేస్తూ, ఫ్యాషన్ కి అసలైన బాద్షా అనిపించుకుంటోంది..

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780